జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 14 ఫిబ్రవరి 2026 పేజీలు : 14



11 లో..

సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

# నల్గొండలో మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం

2 లో..

## నల్లగొండ అంటే కాంగ్రెస్- కాంగ్రెస్ అంటే నల్లగొండ

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా

## రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆయన నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు శు భాకాంక్షలు తెలిపారు.

12 లో..

## పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయోత్సవ సంబరాలు



2 లో..

## మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు



2 లో..

## ఓకే ఒక్క ఓటుతో.. విజయం సాధించాడు..

మిర్యాలగూడ మున్సిపల్ బరిలో ఒకే ఒక్క ఓటు తేడాతో విజయం సాధించాడు 18 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బూడిద సైదులు. శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో బూడిద సైదులుకు 837 ఓట్లు రాగా,సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వల్లంపల్లి వినోద్ కుమార్ కు 836 ఓట్లు వచ్చాయి.



# ఓకే ఒక్క ఓటు తో.. విజయం సాధించాడు..!

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ బరిలో ఒకే ఒక్క ఓటు తేడాతో విజయం సాధించాడు 18 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బూడిద సైదులు. శుక్రవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో బూడిద సైదులుకు 837 ఓట్లు రాగా,సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వల్లంపల్లి వినోద్ కుమార్ కు 836 ఓట్లు వచ్చాయి. దీంతో అభ్యంతరం రావడంతో తిరిగి అధికారులు మరొకసారి ఓట్లను లెక్కించారు. అయినప్పటికీ యధావిధిగా ఫలితం రావడంతో ఒక్క ఓటుతో బూడిద సైదులు గెలుపొందినట్లు అధికారులు ధ్రువీకరించారు. తీవ్ర ఉత్కంఠ పరిస్థితుల మధ్య ఒక్క ఓటుతో బయట పడటంతో అభ్యర్థి బూడిద సైదులతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.



# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు

## పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి13,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన మిర్యాలగూడ, నందికొండ (నాగార్జునసాగర్), హాలియా మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు కోసం అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు. హాలియా, నాగార్జునసాగర్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా, మిర్యాలగూడ మున్సిపాలిటీకి రెండు గోడౌన్లలో లెక్కింపు ఏర్పాట్లు చేశారు. హాలియా నాగార్జునసాగర్లలో కేవలం 12 వార్డులు మాత్రమే ఉండటంతో మధ్యాహ్నం 12 గంటల వరకే ఫలితాలు తేలిపోయాయి. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడలో 48 వార్డులు ఉండటంతో 49 టేబుళ్ల తో లెక్కింపు కార్యక్రమం కొనసాగగా రెండు గంటలకు పూర్తి ఫలితాలు వచ్చేశాయి.

కలెక్టర్ పరిశీలన :- ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పరిశీలించారు. ఏర్పాట్లను, లెక్కింపు జరుగుతున్న తీరును, ఆన్లైన్లో నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, మిర్యాలగూడ తహసిల్దార్ పి.శ్రీనివాస్, పలుశాఖల అధికారులు,సిబ్బంది ఉన్నారు.





# నల్గొండలో మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం

**నల్లగొండ అంటే కాంగ్రెస్-**
**కాంగ్రెస్ అంటే నల్లగొండ**
**నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పై**
**కాంగ్రెస్ జెండా**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో**
**రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుంది**
**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని**
**ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ**
**పూర్వక కృతజ్ఞతలు**
**బిఆర్ఎస్ ఓటమి ఒప్పుకొని...**
**ఆత్మ విమర్శ చేసుకోవాలి**
**ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా**
**ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం**
**రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల**
**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్లగొండ టౌన్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆయన నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి క్లాక్ టవర్ సెంటర్లో మాట్లాడుతూ..నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.గెలుపొందిన అభ్యర్థులంతా అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఓడిపోయిన అధైర్య పడకుండా డివిజన్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.నల్లగొండ అంటే కాంగ్రెస్ అని కాంగ్రెస్ అంటే నల్లగొండ అని ప్రజలు మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు.మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నిక తర్వాత నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. వారానికి రెండుసార్లు నల్లగొండలోనే ఉండి పేదోళ్ల కష్టాలు, సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.ఇకనుంచి ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,కార్పొరేటర్లు ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మారగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# 19వ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా పిడమర్తి కీర్తి లవన్ ఘన విజయం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భగత్ సింగ్ నగర్ 19వ వార్డు కౌన్సిలర్‌గా పిడమర్తి కీర్తి లవన్ విజయం సాధించారు.ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వెంటనే ఆయన అనుచరులు సంబరాలు జరుపుతూ మిఠాయిలు పంచుకున్నారు.ఓటర్ల విశ్వాసానికి తాను న్యాయం చేస్తానని,వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని కీర్తి లవన్ తెలిపారు.తాగునీరు,రహదారులు,డ్రైనేజీ,పారిశుధ్యం వంటి ప్రాథమిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తానని చెప్పారు.ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు.ఎన్నికల సందర్భంగా తనకు మద్దతు ఇచ్చిన వార్డు ప్రజలకు,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానికులు కొత్త కౌన్సిలర్‌పై ఆశలు పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి..?

## కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా ముగ్గురు పేర్లు

**మోత్కూర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 12 వార్డుల్లో 8 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో ఇప్పుడు అందరి దృష్టి చైర్మన్ పీఠంపై కేంద్రీకృతమైంది. చైర్మన్ పదవి ఎవరికి దక్కనుందన్న అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ వర్గాల్లో ప్రధానంగా మూడు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. కుర్మిల్ల ప్రమీల (2వ వార్డు) మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తే కుర్మిల్ల ప్రమీలకు అవకాశం లభించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సమన్వయంతో పనిచేసే శైలితో పాటు వార్డులో గెలుపొందిన తీరు ఆమెకు ప్లస్ పాయింట్‌గా భావిస్తున్నారు. గడ్డం స్వప్న సోమనర్సయ్య (6వ వార్డు) సంఘటితంగా పార్టీ కార్యకలాపాలు నిర్వహించడంలో చురుకుదనం చూపిన గడ్డం స్వప్న పేరు కూడా చైర్మన్ రేసులో వినిపిస్తోంది. స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, నాయకత్వ లక్షణాలు ఆమెకు బలం అంటున్నారు. మెంట రమణ (12వ వార్డు) అనుభవం, పార్టీ పట్ల కట్టుబాటు



ఉన్న నాయకుడిగా మెంట రమణ పేరు కూడా ముందుకు వస్తోంది. పార్టీ లోపల సమతుల్యత దృష్ట్యా ఆయనకు అవకాశం కల్పించే అవకాశాన్ని కొందరు నేతలు సూచిస్తున్నారు. ఇక తుది నిర్ణయం పార్టీ ఉన్నత నాయకత్వం తీసుకోనుంది. సామాజిక సమీకరణాలు, అనుభవం, స్థానిక రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని చైర్మన్ ఎంపిక జరిగే అవకాశముంది. మొత్తానికి మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తిగా మారగా, కాంగ్రెస్‌లో అంతర్గత చర్చలు వేడెక్కుతున్నాయి.

# నూతనంగా గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ .**

దేవరకొండ, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి) దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్ , పొట్ట మురళి, పొట్ట మధు, లకు శాలువాతో సత్కరించి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , నేనావత్ కిషన్ నాయక్ , నీలా రవికుమార్ , కేతావత్ రవీందర్ నాయక్ ,ఇమ్రాన్, బూరన్, సర్పంచ్ బావోజీ, బిఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,రమావత్ తులసీరామ్, నేనావత్ నాగార్జున, జమీర్ బాబా, పగిడిమర్రి నాగరాజు, ఎర్ర విజయ్,లింగం, ప్రశాంత్,తదితరులు ఉన్నారు



# బ్యాలెట్ బాక్స్‌లో పెన్షనర్ల ఆవేదన చీటీ

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని 47వ వార్డులో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడానికి వచ్చిన పెన్షనర్లు తమకు న్యాయంగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ చీటీ వేశారు.తమ సేవాకాలం పూర్తిచేసుకుని పదవీ విరమణ పొందినా,గ్రాచ్యుటీ,పింఛన్ బకాయిలు మరియు ఇతర రిటైర్మెంట్ ప్రయోజనాలు ఆలస్యమవుతున్నాయని వారు పేర్కొన్నారు.మా హక్కుల కోసం ఎన్నిసార్లు అధికారులను కలిసినా ఫలితం లేకపోయింది.అందుకే మా నిరసనను ఇలా తెలియజేస్తున్నాం" అని పలువురు పెన్షనర్లు తెలిపారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని పెన్షనర్లు కోరుతున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

మునగాల ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి ):-

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర,శ్రీ గోవిందాంబ సమేత,శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం 48వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నుండి మంగళవారం వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం మునగాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పుల రజిత జానకి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్ హనుమాన్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పోతుగంటి శ్రీనివాసరావు, లకుమారపు వరప్రసాద్, ముత్యాల సత్యనారాయణ, వీరాచారి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# చదరంగంలో రాష్ట్రస్థాయిలో రాణించాలి - - సర్పంచ్ రాంబాయమ్మ

మునగాల, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి): సీఎం కప్ చెస్ పోటీల్లో నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన మునగాల పట్టణంలోని ట్రినిటీ స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న బంగారపు వేదశ్రీని తాడువాయి సర్పంచ్ రాంబాయమ్మ శుక్రవారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు షీల్డ్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాయమ్మ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. మునగాల మండలం నుంచి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు, పాఠశాల ప్రిన్సిపాల్ జాకబ్ రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యాయులు పాల్గొని వేదశ్రీను అభినందించారు..



# కోదాడలో 'హస్తం' ప్రభంజనం మున్సిపల్ పీఠం కైవసం..

## ఉత్తమ్ ద్వయం 'మార్పు' రాజకీయం సక్సెస్..

## కోదాడలో తిరుగులేని కాంగ్రెస్ ఆధిపత్యం...

## షాక్ ఇచ్చిన రెబల్స్ అయినా హస్తానికే జై...

## కుప్పకూలిన బీఆర్ఎస్ కోట!

**కోదాడ రూరల్.ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కోదాడ మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 35 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని మున్సిపల్ కార్యాలయంపై జెండా ఎగురవేశారు. గత ఎన్నికల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన బీఆర్ఎస్ ఈసారి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

### మంత్రి ఉత్తమ్ పద్మావతి రెడ్డి మార్క్ పాలిటిక్స్

కోదాడ మున్సిపల్ రాజకీయాల్లో సరికొత్త శకం ఆరంభమైంది. 'మార్పు కావాలి – కాంగ్రెస్ రావాలి' అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తమ రాజకీయ చతురతతో కోదాడ కోటపై హస్తం జెండాను ఎగురవేశారు. గత పదేళ్లుగా ఒకే ధోరణిలో సాగిన మున్సిపల్ పరిపాలనకు స్వస్తి పలికి, ప్రజలు భారీ మెజారిటీతో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయడం ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలు, కోదాడ పట్టణ అభివృద్ధిపై ఇచ్చిన హామీలు ఓటర్లను కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా చేశాయి. ముఖ్యంగా పట్టణంలోని మౌలిక సదుపాయాల కల్పనపై అధికార పార్టీ చూపిన చొరవకు ప్రజలు పట్టం కట్టారు.

### వ్యూహాత్మక అడుగులు – గెలుపు గుర్రాలు

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రతి వార్డును జల్లెడ పట్టారు. అభ్యర్థుల ఎంపికలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనుసరించిన సామాజిక సమీకరణాలు పార్టీకి తిరుగులేని బలాన్ని ఇచ్చాయి.ఉత్సాహవంతులైన యువతకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ వారు వేసిన వ్యూహం ప్రత్యర్థుల అంచనాలను తలకిందులు చేసింది.కోదాడ పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీరు మరియు రోడ్ల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని ఉత్తమ్ దంపతులు ఇచ్చిన హామీ ఓటర్లను ఆకట్టుకుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలు తీరు, ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు గృహజ్యోతి పథకాలు పట్టణ ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపాయి.35 వార్డులలో కాంగ్రెస్ పార్టీ 27 స్థానాల్లో విజయం సాధించి, సొంతంగా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునే బలాన్ని సంపాదించుకుంది.గత మున్సిపల్ పాలకవర్గంలో 25 స్థానాలతో బలంగా ఉన్న బీఆర్ఎస్, ఈసారి కేవలం 3 వార్డులకే పరిమితమై భారీ ఎదురుదెబ్బ తిన్నది. ప్రధాన ప్రతిపక్షంగా కూడా నిలవలేక మూడో స్థానానికి పడిపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైందిగతంలో బీఆర్ఎస్ కంచుకోటలుగా భావించిన వార్డుల్లో సైతం కాంగ్రెస్ పాగా వేయడం పద్మావతి రెడ్డి క్షేత్రస్థాయి పనితీరుకు నిదర్శనంగా నిలిచింది.గతంలో ఏకఛత్రాధిపత్యం వహించిన గులాబీ పార్టీ, ఈసారి కనీస పోటీ కూడా ఇవ్వలేక కేవలం సింగిల్ డిజిట్ స్థానాలకే పరిమితమైంది.6 వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. వీరిలో మెజారిటీ అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో, కాంగ్రెస్ బలం మరింత పెరగనుంది.

### రెబల్స్ విజయం

పార్టీ టికెట్ కేటాయింపులో జరిగిన కొన్ని పొరపాట్లు, స్థానిక సమీకరణాల వల్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులపై ఈ రెబల్స్ పైచేయి సాధించారు. వీరు కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నవారే కావడంతో, ఫలితాల అనంతరం వీరంతా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో కాంగ్రెస్ బలం మున్సిపాలిటీలో 32 (27ం5) కు చేరే అవకాశం ఉంది.అభివృద్ధి పనుల్లో కీలకంగా ఉన్నా టికెట్ నిరాకరించడం వల్లే తాము స్వతంత్రులుగా పోటీ చేయాల్సి వచ్చిందని గెలిచిన అభ్యర్థులు పేర్కొంటున్నారు.స్వతంత్రులుగా గెలిచిన వారు కూడా కాంగ్రెస్ సానుభూతిపరులే కావడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ 3 స్థానాలకు ఆశించిన 'మద్దతు' లభించే అవకాశం పూర్తిగా మూసుకుపోయింది. కోదాడ పట్టణంపై ఉత్తమ్ మార్క్ పాలిటిక్స్ ఎంత బలంగా ఉన్నాయో ఈ రెబల్స్ విజయం మరోసారి నిరూపించింది.

### చైర్మన్ పీఠం ఎవరికి?

స్పష్టమైన మెజారిటీ రావడంతో మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రక్రియపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. సామాజిక సమీకరణాలు, పార్టీ పట్ల విధేయత ప్రాతిపదికన చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. ఫిబ్రవరి 16న నిర్వహించే ప్రత్యేక సమావేశంలో నూతన పాలకవర్గం కొలువుదీరనుంది.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి మున్సిపల్ చైర్మన్ పదవిపైనే ఉంది. 35 వార్డుల్లో మెజారిటీ సాధించిన హస్తం పార్టీలో చైర్మన్ అభ్యర్థి ఎంపికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఏ సామాజిక వర్గానికి పీఠం దక్కుతుందనేది ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.పట్టణంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా రాబోయే ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ఒక వర్గం వాదిస్తోంది. గెలిచిన అభ్యర్థుల్లో బలమైన బీసీ నాయకులు ఉండటంతో వీరిలో ఒకరికి అవకాశం దక్కే వీలుంది.పార్టీ విధేయులుగా, ఆర్థికంగా బలమైన అభ్యర్థులుగా ఉన్న రెడ్డి సామాజిక వర్గ నేతలు కూడా ఈ రేసులో ముందంజలో ఉన్నారు. స్థానిక రాజకీయాల్లో వీరి పట్టును దృష్టిలో ఉంచుకుని పదవి కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది.ఎస్సీ,మైనారిటీ సమీకరణల్లో భాగంగా రిజర్వేషన్లు మరియు సామాజిక న్యాయం ప్రాతిపదికన వీరికి ప్రాధాన్యత ఇస్తారా అనే కోణంలోనూ చర్చ సాగుతోంది. ఐదుగురు రెబల్ అభ్యర్థులు కాంగ్రెస్ తిరుగుబాటుదారులు కూడా గెలిచిన నేపథ్యంలో, వారిని తిరిగి పార్టీలోకి ఆహ్వానించి సముచిత స్థానం కల్పించే ఆలోచనలో అదిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పుడూ సామాజిక సంతులనాన్ని పాటిస్తూ నిర్ణయాలు తీసుకుంటారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యతనా,పట్టణ సమస్యలపై అవగాహన ఉండి, అధికారులతో సమన్వయం చేసుకోగల సమర్థుడికి పట్టం కట్టడమా,రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటు బ్యాంకును ప్రభావితం చేసే వర్గానికి పెద్దపీట వేయడమా, తెలియాల్సి ఉంది.గెలిచిన కౌన్సిలర్లలో చైర్మన్ పదవి ఆశిస్తున్న వారు ఇప్పటికే మంత్రిని, ఎమ్మెల్యేను కలిసి తమ వాదనను వినిపిస్తున్నారు. రెబల్ అభ్యర్థులు కూడా తిరిగి పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్న తరుణంలో, ఈ 'సామాజిక ఈక్వేషన్స్' ఎటువైపు మళ్ళుతాయోనని కేడర్ లో ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 16న చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.




# రాచకొండ ఉరుసు ఉత్సవాల గంధం ఊరేగింపు





**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 13, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలోని హజరత్ గాలి షాహిద్ దర్గా ఉరుసు ఉత్సవాల కోసం గంధాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగే రాచకొండ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం గంధం ఊరేగింపుతో ప్రారంభమవుతుంది. మండల కేంద్రం నుంచి గంధాన్ని పూజలు నిర్వహించి రాచకొండలోని దర్గా కు తీసుకు వెళ్లి సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, సులేమాన్, రహీం షరీఫ్, మాధగోరి జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు కట్ల వనజ భాస్కరాచారి, చింతల శైలజ సత్యనారాయణ, సభావత్ రఘు, పందుల యాదగిరి, గునబగంటి రాజు, హర్షద్, అల్తాఫ్, అడ్డు, జహంగీర్, ఉమర్ ఫారూఖ్, హిందూ ముస్లిం భక్తులు పాల్గొన్నారు.

# వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్టులు బహుకరణ

**మునగాల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ):-**

మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టు శివాలయం లో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా వాలంటీర్లుగా పాల్గొనే రుద్ర యూత్ సభ్యులకు, ఎన్ఆర్ఐ వాసా దిలీప్ సహకారంతో వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ–షర్టులు బహుకరించారు. రుద్ర యూత్



సభ్యులకు టీ–షర్టులు అందజేసిన వాసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసా దిలీప్ కి, తండ్రి వాసా శ్రీనివాసరావు కు రుద్ర యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర యూత్ అధ్యక్షులు తంగేళ్ల రాము, సభ్యులు తంగేళ్ల నాగరాజు, తంగేళ్ల భరత్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు మరియు రుద్ర యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో

**31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ కు మద్దతు ప్రకటించి కౌన్సిలర్ గా గెలిపించిన ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్**





**భువనగిరి,ఫిబ్రవరి 13**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న,సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ (జావీద్) గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 31వ వార్డు నుండి,ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి గా ఫర్వీన్,ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ లు తప్పుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో,తన సంపూర్ణ మద్దతు ప్రకటించి,గడప గడపకు తిరిగి ఎన్నికల్లో గెలిపించారు.ఈ సందర్భంగా 31,వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన,సుమయ్య,తబస్సుం శఫీఖ్ అహ్మద్ లు మాట్లాడుతూ 31,వ వార్డులో ఇండిపెండెంట్, అభ్యర్థి గా ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ లు నామినేషన్ వేసి విత్ డ్రా చేసుకొని తమకు పూర్తి మద్దతు తెలిపారని వారి మద్దతుతోనే ఈరోజు,మేము కౌన్సిలర్ గా గెలిచామని ఎల్లకాలం ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ గార్లకు రుణపడి ఉంటామని అన్నారు.అదే విధంగా వార్డు అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని అన్నారు..

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులునారబోయిన రవి ముదిరాజు**

**మునుగోడు, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి)**

పుట్టినరోజు సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో కేక్కటింగ్ చేసిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ వైస్ ఎంపీపీ అనంత వీణా స్వామి గౌడ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు



ఆరేళ్ళ సైదులు,చోల్లేడు మాజీ ఎంపీటీసీ వనం యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, బండారు మల్లేశం, ఉప్పుత్తుల సత్యనారాయణ,వార్డు మెంబర్ నారగోని జగన్,బేరీ కృష్ణయ్య,శ్రీ రాములు,పందుల ముత్తయ్య బండారు రఘు,అనంత శ్రీను,సైదులు గౌడ్, కట్కూరి శంకర్,బోల్లం మహేష్, ముంత హేమంత్ పాల్గొన్నారు

# హాలియా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం...

**- 11 స్థానాల్లో భారీ విజయం**

**- ఒక స్థానంలో బీఆర్ఎస్**

**- ఖాతా తెరవని భాజాపా**

**- భారీ మెజారిటీ సాధించిన ఏడవ వార్డు అభ్యర్థి చింతల చంద్రారెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది.మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 11 వార్డులు కైవసం చేసుకొని ఘనవిజయం సాధించింది.ఒక వార్డుతో బీఆర్ఎస్ సరిపెట్టుకుంది.గడచిన ఎన్నికల్లో 12 స్థానాలకు గాను 6 క్యా స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇదే జోష్ ను కొనసాగిస్తూ తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12 స్థానాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయభేరి మోగించి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసింది. ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గౌని రాజా రమేష్ యాదవ్ తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ మేలోజు శ్రీనివాసులుపై 296 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.రెండవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నకిరేకంటి అన్నపూర్ణ తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ కారంపూడి కవితపై215 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు వెంకటరెడ్డి తన సమీప అభ్యర్థి వర్ర వెంకటరెడ్డి పై 248 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నాలుగవ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కడమంచి ప్రమీల తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మంద విజయలక్ష్మి పై 35 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు.ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిప్రోలు శ్రీదేవి తన సమీప అభ్యర్థి రావుల లక్ష్మమ్మ ఇండిపెండెంట్ పై 250 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఆరవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొంగరాల ఏసు రాజు తన సమీప అభ్యర్థి అన్నెపాక శ్రీనివాస్ బీఆర్ఎస్ పై 385 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఏడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చింతల చంద్రారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టిప్రోలు శ్రీనివాస్ పై 651 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.ఎనిమిదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గౌహర్ జబీన్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పిల్లి గోవిందమ్మ పై 53 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చెరుపల్లి ముత్యాలు తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ నల్లగొండ సుధాకర్ పై 195 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.పదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి

**హాలియా మున్సిపాలిటీ వార్డుల వారిగా విజేతల వివరాలు**




పిల్లి చంద్రకళ ఏకగ్రీవం అయింది.11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దేపావత్ ప్రసాద్ నాయక్ తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ దేపావత్ కృష్ణ పై 175 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎడవల్లి మేరీ తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ పెరుమాళ్ళ పెద్దమ్మ పై 124 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం

## విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసిన కమిషనర్ అశోక్ రెడ్డి

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధికారికంగా ఫలితాలను ప్రకటించారు, మున్సిపాలిటీ లోని 12 వార్డులకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీకే విజేతలుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిలిచారు,కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం విజేతలుగా నిలిచిన అభ్యర్థులకు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు, వార్డుల వారీగా విజేతల వివరాలు 1వ వార్డు యాకిడి నాగ మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 225 ఓట్ల మెజార్టీ,2వ వార్డు నటువ నరేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 71 ఓట్ల మెజార్టీ,3వ వార్డు గూడపర్తి రాజా ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 314 ఓట్ల మెజారిటీ, 4వ వార్డు మంద గౌతమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 256 ఓట్ల మెజారిటీ,5వ వార్డు పాయర్డు బాబు రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 359 ఓట్ల మెజారిటీ,6వ వార్డు అంగోతు చందులాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 247 ఓట్ల మెజారిటీ,7వ వార్డు మైలపల్లి జానకి కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి 342 ఓట్ల మెజారిటీ, 8వ వార్డు నకిరేకంటి రమణ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 129 ఓట్ల మెజారిటీ,9వ వార్డు ఇర్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 399 ఓట్ల మెజారిటీ,10వ వార్డు వి.వినిషా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 361 ఓట్ల మెజారిటీ,11వ వార్డు పగడాల నాగరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 295 ఓట్ల మెజారిటీ 12వ వార్డు స్వర్ణ మానస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 324 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లు భారీగా గెలవడంతో మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు,ఫలితాలు వెల్లడైన వెంటనే అభ్యర్థుల మద్దతుదారులు టపాసులు పేలుస్తూ,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు, 9వ వార్డులో ఇర్ల రామకృష్ణ 399,10వ వార్డులో వి.వినిషా 361,ఓట్లతో భారీ మెజారిటీలతో గెలుపొంది ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



# కోదాడలో 'క్యాంపు' రాజకీయం:

### గెలిచిన కౌన్సిలర్లను రహస్య ప్రాంతాలకు తరలించిన కాంగ్రెస్!
### - ప్రజాజ్యోతి ముందస్తు విశ్లేషణ నిజం..
### గెలిచిన వెంటనే రిసార్టులకు అభ్యర్థులు
### - చైర్మన్ పీఠంపై పట్టు కోసం మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాస్టర్ ప్లాన్
### 16వ తేదీ వరకు హైడ్రామా!

**కోదాడ రూరల్. ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

కోదాడ మున్సిపాలిటీలో ఫలితాల అనంతర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. 'ప్రజాజ్యోతి' పత్రిక నిన్న ముందే విశ్లేషించిన విధంగానే, గెలిచిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అత్యంత రహస్యంగా క్యాంపులకు తరలించింది. మొత్తం 35 వార్డుల్లో 27 వార్డులను కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీ సాధించినప్పటికీ, ఏమాత్రం అజాగ్రత్త వహించకుండా అభ్యర్థులందరినీ ఏకతాటిపై ఉంచేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు.కేవలం 3 స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్, ఏవైనా వ్యూహాలు పన్నకముందే కాంగ్రెస్ అభ్యర్థులను క్యాంపులకు తరలించడం ద్వారా ఉత్తమ్ ద్వయం ప్రత్యర్థులకు కోలుకోలేని దెబ్బ తీశారు. ఫిబ్రవరి 16న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సమయానికి నేరుగా వీరంతా పట్టణానికి చేరుకోనున్నారు.పదేళ్ల తర్వాత కోదాడ మున్సిపాలిటీపై హస్తం జెండా ఎగరబోతుండటంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. అయితే, చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై క్యాంపులో ఉన్న కౌన్సిలర్ల మధ్య కూడా అంతర్గత చర్చలు సాగుతున్నాయి."కోదాడ మున్సిపల్ ఫలితాలు రాగానే సంబరాలు మొదలవ్వాల్సింది పోయి.. అభ్యర్థుల తరలింపు మొదలైంది. జనరల్ మహిళ పీఠం కోసం సామాజిక వర్గాల మధ్య సాగుతున్న 'వార్' కారణంగా, అభ్యర్థులు చేజారకుండా ఉండేందుకు అధిష్ఠానం ఈ హైటెక్ క్యాంపును ఏర్పాటు చేసింది. గెలిచిన అభ్యర్థులను కుటుంబ సభ్యులకు కూడా దొరకకుండా, నేరుగా ఏసీ బస్సుల్లోకి ఎక్కించి రిసార్టులకు తరలించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది." "గెలుపు సర్టిఫికేట్ చేతికి రాగానే.. ఇంటికి వెళ్లకుండా నేరుగా ఏసీ బస్సుల్లోకి! కోదాడ మున్సిపాలిటీలో సామాజిక వర్గాల ఒత్తిడి ఎంతలా ఉందంటే, గెలిచిన అభ్యర్థులను కంటికి రెప్పలా కాపాడుకోవడం పార్టీలకు సవాలుగా మారింది. ఫలితంగా కోదాడ వీధులన్నీ ఇప్పుడు లగ్జరీ బస్సుల శబ్దాలతో మార్మోగుతున్నాయి."



ప్రజాజ్యోతి

13 Feb 2026 - Page 8

## కోదాడ మున్సిపల్ పీఠంపై 'జనరల్ మహిళ' పోరు:

### సామాజిక వర్గాల ఒత్తిడి,క్యాంపు రాజకీయాలకు శ్రీకారం!
### గెలిచిన వెంటనే ఏసీ బస్సుల్లో అభ్యర్థుల తరలింపు..
### మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వ్యూహం

కోదాడ రూరల్ , ఫిబ్రవరి 12( ప్రజాజ్యోతి)

కోదాడ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం నిప్పుకణికలా మారింది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధానంగా నాలుగు సామాజిక వర్గాల మధ్య మొదలైన పోరు, ఇప్పుడు మునుపెన్నడూ లేని విధంగా 'క్యాంపు' రాజకీయాలకు దారితీసింది. ...

సర్టిఫికేట్ రాగానే బస్సులోకి..

కోదాడలో 'హస్తం' సునామీ:

రికార్డు మెజార్టీలతో మున్సిపల్ పీఠం కైవసం!

ఏకగ్రీవాలతో మొదలై.. భారీ మెజార్టీలతో ముగిసిన పోరు..

27 వార్డుల్లో కాంగ్రెస్ జైత్రయాత్ర

కోదాడ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 35 వార్డులకు గాను 27 వార్డుల్లో జయకేతనం ఎగురవేసి మున్సిపల్ పీఠాన్ని సుస్థిరం చేసుకుంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ఎన్నికల్లో అభ్యర్థులు కళ్లు చెదిరే మెజార్టీలతో ప్రత్యర్థులను చిత్తు చేశారు.వార్డు 30,కాంగ్రెస్ అభ్యర్థి కారింగుల ఉమా అత్యధికంగా 1234 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. వార్డు 1,కాంగ్రెస్ అభ్యర్థి సామినేని నరేష్ 1038 ఓట్ల మెజారిటీ,వార్డు 14,కాంగ్రెస్ అభ్యర్థి కందుల కోటేశ్వరరావు 854 ఓట్ల మెజారిటీ,వార్డు 35, కాంగ్రెస్ అభ్యర్థి పార సీతయ్య సత్యవతి 794 ఓట్ల మెజారిటీ,వార్డు 28, కాంగ్రెస్ అభ్యర్థి తోట జ్యోతిశ్రీనివాస్ 764 ఓట్ల మెజారిటీ,వార్డు 8,కాంగ్రెస్ అభ్యర్థి రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ 727 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేశాయి. మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభ్యర్థులు వెయ్యి ఓట్లకు పైగా భారీ మెజార్టీలను సాధించి కొత్త రికార్డులను లిఖించారు.

# 35వ వార్డు కౌన్సిలర్ పార సత్యవతి సీతయ్యకు ఘన సన్మానం

### రిజల్ట్ వెలువడిన వెంటనే ఆజాద్ నగర్ మహిళల ఆనందోత్సాహం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):**

35వ వార్డు కౌన్సిలర్ పార సత్యవతి సీతయ్య రిజల్ట్ శుక్రవారం వెలువడిన సందర్భంగా కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ మహిళలు ఆనందోత్సాహాలతో ఘన సన్మానం నిర్వహించారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆమెకు ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.ఆజాద్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ, "వార్డు సమస్యల పరిష్కారంలో పార సత్యవతి సీతయ్య ఎప్పుడూ ముందుంటారు. తాగునీరు, రోడ్లు, వీధి దీపాల సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు" అని ప్రశంసించారు.రిజల్ట్ వెలువడిన వెంటనే మహిళలు ఒకచోట చేరి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్యవతి సీతయ్య మాట్లాడుతూ, "ఇది నా వ్యక్తిగత విజయం కాదు, 35వ వార్డు ప్రజల విజయం. మహిళల ఆశీర్వాదం, ప్రజల విశ్వాసం నన్ను మరింత బాధ్యతతో పనిచేయించేలా చేస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్డు అభివృద్ధికి మరింత కృషి చేస్తానని సత్యవతి సీతయ్య హామీ ఇవ్వడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# మోతె మండల కేంద్రంలో కళాజాత ప్రదర్శన.....

**మోతె ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి):**


తెలంగాణ గ్రామీణ బ్యాంకు మోతె శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన మ్యాజిక్ షో ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల మధ్య విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత,సాంకేతిక అక్షరాస్యతపై, ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకం(పిఎం జెజెబివై) అటల్ పెన్షన్ యోజన ( ఏపీవై ) జనరల్ ఇన్సూరెన్స్, డిజిటల్ లావాదేవీలు, ట్యాంకు రుణాలు వివిధ ప్రభుత్వ స్కీములపై వివరించారు. అలాగే సైబర్ నేరాల గురించి ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ సురేందర్, క్యాషియర్ లింగారెడ్డి,కళాజాతి కళాకారులు మోతె బ్యాంకు మిత్ర బ్యాంకు గురిజాల వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకు చెక్ పెట్టిన ప్రజా తీర్పు బుజిలాపురంలో అనురాధ ఘనవిజయం

**మోత్కూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ 5వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి మొగుళ్ల అనురాధ విజయం సాధించారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఎదుర్కొంటూ ప్రజల మద్దతుతో గెలుపొందడం విశేషంగా నిలిచింది. 5వ వార్డు (బుజిలాపురం)లో జరిగిన పోటీలో మొగుళ్ల అనురాధ 313 ఓట్లు సాధించి సమీప ప్రత్యర్థిపై 55 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 1025 ఓట్లు పోలయ్యాయి. స్థానిక సమస్యలపై స్పష్టమైన హామీలు, ఇంటింటి ప్రచారం, ప్రజలతో నేరుగా మమేకమవడం ఆమె గెలుపుకు దోహదపడిన అంశాలుగా స్థానికులు పేర్కొంటున్నారు.విజయం అనంతరం అనురాధ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా వార్డు అభివృద్ధే నా లక్ష్యం. తాగునీరు, కాలువలు, పారిశుధ్యం వంటి మౌలిక పై ప్రత్యేక దృష్టి సారిస్తాను అని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. విజయోత్సాహంలో అనుచరులు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.



# ఉత్కంఠ రేపిన పోచంపల్లి ఫలితాలు...

## మున్సిపాలిటీలో కాంగ్రెస్ ముందంజ -- బిఆర్ఎస్ గట్టి పోటీ

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా ముగిశాయి. మొత్తం 13 వార్డుల్లో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు సాయంత్రం వరకు కొనసాగగా, ప్రతి రౌండ్‌లో ఆధిక్యాలు మారుతూ ఉత్కంఠను రేకెత్తించాయి. చివరికి కాంగ్రెస్ పార్టీ 6 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, బిఆర్ఎస్ 5 స్థానాలతో సమీప పోటీ ఇచ్చింది. బిజెపి మరియు స్వతంత్ర అభ్యర్థి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పార్టీ వారీగా ఫలితాలు

కాంగ్రెస్ -- 6 స్థానాలు
బిఆర్ఎస్ -- 5 స్థానాలు
బిజెపి -- 1 స్థానం
స్వతంత్ర -- 1 స్థానం

మొత్తం ఫలితాలను పరిశీలిస్తే, ఏకపక్ష విజయం కాకుండా ప్రజలు సమతుల్య తీర్పు ఇచ్చినట్లు తెలుస్తోంది. వార్డుల వారీగా ఫలితాలు చూస్తే 1వ వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీరామ్ మంజుల లింగస్వామి కేవలం 8 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించడం గమనార్హం. ఈ వార్డులో ప్రతి ఓటు కీలకంగా మారింది. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి 65 ఓట్ల ఆధిక్యంతో గెలిచి పార్టీ ఖాతా ప్రారంభించారు. 3వ వార్డులో రావుల జంగయ్య 241 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్‌కు బలమైన ఆధిక్యం తీసుకువచ్చారు. 4వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పెద్దల చక్రపాణి 93 ఓట్ల తేడాతో గెలుపొందారు.

5వ వార్డులో బాత్క లింగస్వామి (బిఆర్ఎస్) 146 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

6వ వార్డులో కర్నాటి వరలక్ష్మి నరసింహ (బిఆర్ఎస్) 61 ఓట్ల తేడాతో గెలిచారు.

7వ వార్డులో రాపోలు కావ్య వేణు (బిఆర్ఎస్) 53 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దేవరాయ కుమార్ 85 ఓట్ల ఆధిక్యంతో గెలిచి పార్టీ స్థితిని బలోపేతం చేశారు.

9వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి జింకల లావణ్య యాదగిరి 141 ఓట్ల మెజారిటీతో గెలిచి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యారు.

10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ 629 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించడం ఈ ఎన్నికలలో అతిపెద్ద మెజారిటీగా నిలిచింది.

11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కుడికాల అఖిలబలరాం 140 ఓట్ల తేడాతో గెలిచారు.

12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు కేవలం 16 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించడం ఉత్కంఠ రేపింది.

13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి సూరేపల్లి రాధిక రమేష్ 213 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ ఫలితాలు స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, పూర్తి మెజారిటీకి సమీపంలో మాత్రమే నిలిచింది. బిఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వడంతో మున్సిపాలిటీ పాలనలో వ్యూహాత్మక నిర్ణయాలు కీలకం కానున్నాయి. బిజెపి,
స్వతంత్ర అభ్యర్థి విజయం కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

# ఆ నలుగురిలో చైర్మన్ పీఠం ఎవరికి దక్కేనో...?



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన గ్రేడ్ వన్ మున్సిపాలిటీ







అయిన మిర్యాలగూడ చైర్మన్ పీఠం ఎవరిని వరించు నో అని పట్టణ్ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలి అత్యధికంగా 31 స్థానాలు గెలుచుకొని విజయ దుందుభి మోగించింది. అధికార పార్టీ కావడంతో మొదటి నుండి కాంగ్రెస్ పీఠంపై ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. చైర్మన్ పీఠం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి తన భార్య కవితను 17వ, వార్డు బరిలో నిలిపారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గుడిపాటి నవీన్ తన సతీమణి శిరీష ను41వ వార్డు నుండి, బీసీ సామాజిక వర్గానికి చెందిన డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ తన సతీమణి సుధను 31 వ వార్డు నుండి బరిలో నిలిపి విజయం సాధించారు. మొదటినుంచి చైర్మన్ అభ్యర్థులుగా వీరి పేరు పెద్ద ఎత్తున వినిపిస్తుండగా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన దగ్గర నుండి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ సైతం చైర్మన్ పదవిని ఆశిస్తూ తన తల్లి మిట్టపల్లి శ్రీదేవిని బరిలో నిలిపి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారు చైర్మన్ పదవిని ఆశిస్తూ అధినాయకులతో కలిసి పావులు కదుపుతున్నట్లు సమాచారం. కాగా చైర్మన్ అభ్యర్థి ఎవరు అవుతారనే అంశం పట్టణంలో తీవ్ర చర్చ కొనసాగుతుండగా, ఈనెల 16న మొదటి కౌన్సిల్ సమావేశం, ప్రమాణ స్వీకారం ఉండటంతో చైర్మన్ అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకుతెరపడనుంది.

# అందకారంలో గాంధీనగర్ ఎస్సీ కాలనీ - - వేలాడుతున్న తీగలతో భయాందోళన

**మోత్కూర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ఎస్సీ కాలనీ ప్రమాదానికి వేదికగా మారింది. ఈరోజు మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో కాలనీలో ఒక పెద్ద చెట్టు కూలడంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విరిగిన స్తంభాల్లో రెండు తొలగించినప్పటికీ, మరో స్తంభాన్ని అలాగే వదిలేయడంతో అది ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో అనామతుగా నిలిచింది. నడిరోడ్డుపై విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండటంతో కాలనీ ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించే ఈ మార్గంలో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు కూలిన ఘటనతో గాంధీనగర్ ఎస్సీ కాలనీ పూర్తిగా చీకటిలో మునిగిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని తొలగించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏ క్షణంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# మున్సిపల్ ఎన్నికల్లో లారీ అసోసియేషన్ నాయకుల విజయకేతనం:









**కోదాడ రూరల్, ఫిబ్రవరి 13( ప్రజాజ్యోతి)**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో లారీ అసోసియేషన్ నాయకులు ఘన విజయం సాధించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. లారీల ఫీల్డ్‌కు చెందిన నలుగురు కీలక వ్యక్తులు కౌన్సిలర్లుగా విజయం సాధించడం విశేషం. కోదాడ లారీ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులు తూనం కృష్ణ, ప్రధాన కార్యదర్శి యలమందల నరసయ్య, మాజీ అధ్యక్షులు గుండపునేని నాగేశ్వరరావు, మరియు మాజీ కోశాధికారి తోట జ్యోతి శ్రీనివాస్ తమ వార్డుల నుండి పోటీ చేసి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ నాయకులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. “మా అసోసియేషన్ నాయకుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన లారీ అసోసియేషన్ సభ్యులకు, నాయకులకు మరియు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన కోదాడ పట్టణ ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం” అని వారు పేర్కొన్నారు. లారీ రంగం నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాగారం బంగ్లా చౌరస్తాలో జ్యూస్ సెంటర్ ప్రారంభం

**- గ్రామ అభివృద్ధికి చిన్న వ్యాపారాలే బలమని సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న వ్యాఖ్య**

**నాగారం ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి.**



నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామపంచాయతీ పరిధిలోని చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యూస్ సెంటర్‌ను శుక్రవారం గ్రామ సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో స్వయం ఉపాధి నీ ఏర్పరచుకోవడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు గ్రామ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత ఉద్యోగాల కోసం పట్టణాలకు వెళ్లకుండా, స్వగ్రామంలోనే ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరఫున అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, యువకులు పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన జ్యూస్ సెంటర్ గ్రామ ప్రజలకు శుభ్రతతో కూడిన నాణ్యమైన పానీయాలు అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# డి.కొత్తపల్లిలో దోమల నివారణకు ఫ్యాగింగ్ ప్రారంభం

**- గ్రామ ప్రజల ఆరోగ్యం మా ప్రథమ కర్తవ్యం...సర్పంచ్ సంధ్య గోవర్ధన్**

**నాగారం ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో దోమల వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఫ్యాగింగ్ కార్యక్రమాన్ని సర్పంచ్ దోమల పెల్లి సంధ్య గోవర్ధన్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, చెరువుల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫ్యాగింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య గోవర్ధన్ మాట్లాడుతూ, దోమల పెరుగుదలతో మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా ఫ్యాగింగ్ చేపట్టామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, అవసరమైతే మరిన్ని సార్లు ఫ్యాగింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పంచాయతీతో సహకరించి స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మృతుడు 5.5 ఎత్తు, గ్రే కలర్ షర్టు, బ్లాక్ కలర్ పాయింట్**

**మృతుడి ముఖం గుర్తు పట్టరాని స్థితిలో ఉన్నది**

**రైల్వే పోలీస్ ఎస్సై బొడిగె రామకృష్ణ**



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**


నల్గొండ నుంచి చర్లపల్లి వైపు వెళ్తున్న రైల్ నెంబర్ 07616 గురువారం రాత్రి సమయంలో 9 గంటలకు సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు నల్గొండ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై బొడిగె రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్లపల్లి వైఫ్ వెళుతున్న స్పెషల్ రన్నింగ్ రైల్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తుందని అన్నారు. మృతదేహం రామన్నపేట చిట్యాల రైల్వే పోలీస్ స్టేషన్ మధ్య రైల్వే ట్రాక్ పై పడి ఉన్నదని మృతుని ముఖం గుర్తు పట్టరాని స్థితిలో చిదరమై ఉన్నదని తెలిపారు మృతుడు అందాజా 5.5 ఎత్తు ఉంటాడని మృతుడు గ్రే కలర్ షర్ట్ బ్లాక్ కలర్ లోయర్ గ్రీన్ కలర్ అండర్వ్ర్, మృతుడుపై ఉన్నాయీ , మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్సై పేర్కొన్నారు. ఈ విషయంపై నల్గొండ రైల్వే స్టేషన్ మాస్టర్ అభినవ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్గొండ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బుడిగ రామకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. మృతుని గురించి ఏమైనా సమాచారం తెలిస్తే నల్గొండ ప్రభుత్వ రైల్వే స్టేషన్ ఎస్సై 8712658595, 8897677816 కి సమాచారం ఇవ్వగలరని ఆయన కోరారు.

# ఓటుతోపాటు... విన్నపాలు వచ్చాయి...!

**బ్యాలెట్ బాక్స్ ల్లో వెలుగు చూసిన చిట్టీలు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 13,( ప్రజాజ్యోతి ):**

ఓటర్లు అమూల్యమైన ఓటుతో పాటు, తమ సమస్యలను ఏకరువు పెడుతూ.. వినతి పత్రాలను బ్యాలెట్ బాక్స్ లో వేసిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ మున్సిపాల్టీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో వెలుగు చూసింది. 48 వార్డు బాక్స్ లో బ్యాలట్ పేపర్ తోపాటు 49 చిట్టీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లభ్యమైన చిట్టీలలో ఓ ప్రభుత్వమా తాము రిటైర్మెంట్ అయ్యి 15 నెలులు గడిచింది. మాకు రావాల్సిన చెల్లించాల్సిన డబ్బులు ఏ ఒక్క పైసా కుడా ఇవ్వలేదని,అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యం పాలవుతు ఆసుపత్రులోమెరుగైన వైద్యం చేయించుకోలేక ఇప్పటి వరకు 62 మంది చనిపోయారు. అందుకే బాధతో మేము చనిపోకముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అని రాసారు. మరి కొంతమంది మెయిన్ రోడ్ విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలు చిట్టీలు బాక్స్లోవేసినట్లు అధికారులు గుర్తించారు.



# 29,వ వార్డు కౌన్సిలర్ గా పోతంశెట్టి మంజుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై భారీ మెజారిటీ తో ఘన విజయం

**నా గెలుపు వార్డు ప్రజలకు అంకితం**





భువనగిరి,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ29,వ వార్డు కౌన్సిలర్ గా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పై భారీ మెజారిటీ సాధించిన పోతంశెట్టి మంజుల,ఇది ప్రజా తీర్పు, 29వ,వార్డు ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా గెలిచిన కాంగ్రెస్,పార్టీ పోతంశెట్టి మంజుల మీడియాతో, మాట్లాడుతూ నాకు,ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన,29వ వార్డు ప్రజలకు నా శతకోటి వందనాలు,నేను ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీను తూచ,తప్పకుండా పాటిస్తా నని అన్నారు.అదే విధంగా 29,వ వార్డును అఅన్ని విధాలుగా భివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని అన్నారు. మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ లోని 29వ,వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేసి గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తన భార్య మున్సిపాల్ మాజీ ఫ్లోర్ లీడర్ గా పోతంశెట్టి మంజుల గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మన,29 వా వార్డు ఆదర్శ వార్డు గా అభివృద్ధి చేసుకుం దామని అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం,రైతులకు రుణమాఫీ,ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు ప్రజలకు,అత్యధిక ఇండ్లు ఇప్పించానని గుర్తు చేశారు. అలాగే,29వ వార్డు లో,గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తానని అన్నారు.గెలుపు ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పింగల్ రెడ్డి హారూన్ షరీఫ్,శ్రీధర్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఎండీ ఆసిమ్,రెహాన్,ఎండీ ఇంతియాజ్ హర్షిత,ఆసిఫ్,అసద్ భాయ్,కామ్రాన్ హుస్సేన్ ఎండీ కామ్రాన్,ఉస్మాన్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో మున్సిపల్ ఎన్నికల విజయోత్సవ ర్యాలీ

**చండూరు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గం లోని చండూరు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా,విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తా నా మీద నమ్మకంతో పార్టీ మీద నమ్మకంతో నిలబడ్డ అభ్యర్థుల మీద నమ్మకంతో గెలిపించిన వారందరికీ శుభాకాంక్షలు. గతంలో గెలిచిన వారిలాగా భూకబ్జాలు పంచాయతీలు చేయము.చండూరు ప్రజలను కడుపులో పెట్టుకుంటాం గెలిచిన ఏడుగురు వార్డు కౌన్సిలర్ల తరపున మాటిస్తున్న ఎవరికి కష్టమొచ్చినా కుటుంబ సభ్యుడి లాగా ఉంటాం కడపలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పులివెందుల ఎట్లనో మునుగోడు రాజ్ గోపాల్ రెడ్డికి అట్ల మునుగోడు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ప్రాణం పోయినా చేయడు రాజగోపాల్ రెడ్డి,ఎంతోమంది యువకులు మద్యానికి బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.వారిని కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది.రాబోయే మూడు సంవత్సరాలలో చండూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా.ఇండ్లు లేని పేదవారికి ప్రభుత్వ భూమిని గుర్తించి వార్డుకు 50 మంది చొప్పున పేదవారికి ఇండ్లు కట్టించి ఇస్తా, చండూరు మున్సిపల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, సిసి రోడ్లు త్రాగునీరు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజ్ గోపాల్ రెడ్డి డైరెక్షన్ తో సిపిఐ,కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి.చండూరు మున్సిపాలిటీని సిపిఐ కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కైవసం చేసుకున్నాయి.రాజగోపాల్ రెడ్డి ప్రతి పేదవాని గుండెలో ప్రేమగా నిలబడతాడు. ప్రజల కోసం తపన పడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినూత్నంగా ఆలోచిస్తారు రాజగోపాల్ రెడ్డి.కాంగ్రెస్ సిపిఐ పార్టీలు ఐక్యంగా సాగితే నియోజకవర్గంలో తిరుగు ఉండదు. కలిసికట్టుగా పని చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాం. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, గెలుపొందిన



అభ్యర్థులు, వీరితోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# భారీ మెజారిటీతో చింతల చంద్రారెడ్డి విజయం

**హాలియా ,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి)**



హాలియా మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. ఈనెల11 న జరిగిన హాలియా మున్సిపాలిటీ ఎన్నికల్లో శు క్రవారం వెలువడిన ఫలితాలలో ఏడవ వార్డు అభ్యర్థి చింతల చంద్రారెడ్డి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టిప్రోలు శ్రీనివాస్ పై 651 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు.ఈ విజయంతో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. తనపై విశ్వాసం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలందరికీ ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.వార్డు ప్రజలు తనపై గురుతర బాధ్యత పెట్టారన్నారు.ప్రజలకు తనపై ఉన్న విశ్వాసంతో గెలిపించినందుకు అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీ హస్త గతం

**-మంత్రి ఉత్తమ్ ఇలా కాలో మూడు రంగుల జెండా రెపరెప**

**-19 వార్డులలో హస్తం పై చేయి**

**-4 వార్డులలో బిఆర్ఎస్**

**-1 సిపిఐ మరొకటి సిపిఎం**

**-3 స్వతంత్రులు**

**-కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు**

**మంత్రి ఉత్తమ్**

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని ప్రజలు మరొకసారి హస్తం గుర్తుపై ఓటేసి నిరూపించుకున్నారు. పట్టణంలో మొత్తం 28 వార్డులకు గాను మూడో వార్డు ఏకగ్రీవం అవ్వగా శుక్రవారం వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అస్తగతం చేసుకున్నది 19 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒకటి సిపిఎం, సిపిఐ చొప్పున బిఆర్ఎస్ నాలుగు స్వతంత్ర అభ్యర్థులు మూడు గెలుచుకున్నాయి గెలిచిన అధికార పార్టీ అభ్యర్థులు క్యాంప్ రాజకీయాలకు వెళ్లినట్లు సమాచారం అత్యధికంగా 21 వార్డు కౌన్సిలర్ తన్నీర్ మల్లికార్జునరావు 699, శ్రీనివాస్ గౌడ్ 513, 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి 503 మెజార్టీ తో గెలుపొందారు. విజయానికి సహకరించిన పట్టణ ప్రజలకు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరపారుల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, ప్రతి ఒక్కరికి ఇచ్చిన హామీని క్రమం తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని సహకరించిన ప్రజలందరికీ న్యాయం చేస్తానని మంత్రి తెలిపారు.







# పట్టు వదలని విక్రమార్కులు.. .రెండుసార్లు ఓడి మూడోసారి బరిలో నిలిచి విజయం సాధించిన ఏజాజ్, గంధం పాండు...

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):**

కోదాడ మునిసిపల్ ఎన్నికల బరిలో వరుస గా కాంగ్రెస్ పార్టీ నుండి రెండు సార్లు పోటీ చేసి పరా జయం చెందిన నిరాశ చెందకుండా ప్రజల మధ్యనే ఉంటూ మూడోసారి బరిలో విలిచిన 16 వార్డు అభ్యర్థి ఏజాజ్ ఈ సారి విజయం సాధించాడు.కాగా రెండుసార్లు ఓడిన కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ టికెట్ ఇవ్వకపోయినా నిరాశ చెందకుండా స్వతంత్ర అభ్యర్థిగా 34 వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు... 398 మెజార్టీతో గెలుపొందారు..... స్వతంత్ర అభ్యర్థిగా... గెలుపొందారు.మూడోసారి పోటీ చేసివిజయంసాధించాడు .రెండుసార్లు ఓడిన ప్రజల మధ్య ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ వార్డు సమస్యలలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ఇంటింటికి సేవకుడిగా పనిచేసి వారి ఆశీర్వాదంతో మూడోసారి



గంధం పాండు విజయం సాధించాడు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విజయానికి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని వార్డు సమస్యల లో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# జయహో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచిన భార్యాభర్తలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)నేరేడుచర్ల మున్సిపల్




ఎన్నికల్లో భార్యాభర్తలు కౌన్సిలర్ గా గెలిచారు కాంగ్రెస్ నుండి 4 వార్డు అభ్యర్థిగా కొనతం మంజుల మరియు 15వ వార్డు అభ్యర్థిగా కొనతం చిన్న వెంక రెడ్డి ఇద్దరూ భారీ మెజార్టీతో గెలుపొందారు . మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది అన్నారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని మరియు ప్రతి ఒక్కరూ పథకాలు లబ్ధి పొందాలని వారు తెలిపారు ప్రజలు మరియు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

ముున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయంతో మున్సిపల్ పీఠాన్ని సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు శుక్రవారం బారీ ర్యాలీతో కాంగ్రెస్ జెండాల చేత బూని పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కి గజమాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హాలియా పట్టణంలో బాణాసంచా పేల్చి డీజే సప్పులతో డ్యాన్సులు చేసి అలరించారు.ఈ సందర్భంగా జైవీర్ తన సొంత పాటకు స్టెప్పులు వేయడంతో కార్యకర్తల్లో ఆనందం ఉత్సాహం రెట్టింపు అయింది.మిర్యాలగూడ రోడ్డు బస్టాండ్ సాగర్ రోడ్ దేవరకొండ రోడ్ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ జెండాలతో కౌన్సిలర్ అభ్యర్థులు ర్యాలీని నిర్వహించారు.



# నల్గొండ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ హవా 27 డివిజన్లోతో మేయర్ పీఠం కైవసం

నల్గొండ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)

శుక్రవారం వెలువడిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలలో, కాంగ్రెస్ పార్టీ 27 డివిజన్లు, బిఆర్ఎస్ 9, బిజెపి మూడు, ఎంఐఎం రెండు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాలుగు స్థానాలలో గెలుపొందారు. ఈ ఫలితాలలో నల్గొండ కార్పొరేషన్ మేయర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా అతి తక్కువ డివిజన్లకే బిఆర్ఎస్ పరిమితమైంది, మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి భారీ ఓట్లతో గెలుపొందగా వారికి చైర్మన్ స్థానం దక్కింది. గెలుపొందిన కార్పొరేటర్లు భారీ ర్యాలీలతో సంబరాలు నిర్వహించారు. కొన్ని డివిజన్లో ఫలితాలలో తప్పులు జరిగాయి అంటూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఎంఐఎం శ్రేణులు నిరసన తెలపడంతో పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్త నెలకొన్నది.

# 28,29,వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లుగా గెలిచిన పోతంశెట్టి మంజుల వెంకటేష్,సూదగాని సరిత రాజు

**భువనగిరి,ఫిబ్రవరి 13**

(ప్రజాజ్యోతి)భువనగిరి,మున్సిపాలిటీ పరిధిలోని 28,మరియు 29,వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లుగా,బి ఆర్ఎస్ పార్టీ ప్రత్యర్థులపై భారీ మెజారిటీ తో ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28, మరియు 29,వ వార్డుల



గెలుపు ప్రజలకే అంకితం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో వార్డు లో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రెండు వార్డులను ఆదర్శ వార్డులుగా తీర్చి దిద్దుతామణి అన్నారు. అలాగే మమ్మల్ని బాధ్యతగా గెలిపించిన ఓటరు మహాశాయులకు వార్డు ప్రజలకు ముఖ్యంగా మీడియా మిత్రులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎండీ ఇస్తియాక్ అహ్మద్ గార్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# చండూరు మున్సిపాలిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన - కాంగ్రెస్ నాయకులు

చండూరు ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన పోరులో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు 471 ఓట్ల భారీ మెజార్టీ తో బిజెపి అభ్యర్థి పై గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కోడి శ్రీనివాసులు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అబ్బురబోయిన రవి, మోగుదాల శేఖర్, కల్లెట్ల శంకర్ పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో కాంగ్(రేస్) ఘన విజయం

-కాంగ్రెస్ 19
-బీఆర్ఎస్ 04
-సిపిఎం 01
-సిపిఐ 01
-స్వతంత్రులు 03

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 11 జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ నుండి 28 వార్డులలో కాంగ్రెస్, బిఆర్ఎస్,సిపిఐ సిపిఎం జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేయగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫలితాల జాబితాలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నారు.
తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఈ ఏడాది ప్రథమార్థంలో ఎన్నికలు జరగనున్నాయి. 2021లో డీఎంకే 133 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# వాళ్లు మద్దతిస్తే బీజేపీ ఖాతాలో మరికొన్ని మున్సిపాలిటీలు.. భైంసాలో మజ్లిస్ గెలుపు

**ఆదిలాబాద్‌లో 49 వార్డులకు గాను 21 స్థానాలు గెలిచిన బీజేపీ**

**నారాయణపేట, రాయికల్‌లో ముందంజలో బీజేపీ**

**భైంసాలో 26 వార్డులకు 12 చోట్ల మజ్లిస్ విజయం**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. 49 వార్డులకు గాను ఇప్పటివరకు బీజేపీ 21, కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ 6 సీట్లు గెలుచుకున్నాయి. నిర్మల్‌లో కాంగ్రెస్‌కు 19, బీజేపీ 10, బీఆర్ఎస్ 1, రాయికల్‌లో బీజేపీ 5, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మూడు వార్డుల చొప్పున గెలిచాయి. మెట్‌పల్లిలోనూ బీజేపీ ముందంజలో ఉంది. కామారెడ్డిలో కాంగ్రెస్ 19, బీజేపీ 18, బీఆర్ఎస్ 10 వార్డులు దక్కించుకున్నాయి.నారాయణపేటలో 24 వార్డులకు గాను బీజేపీ అత్యధిక స్థానాలు (11) గెలుచుకుంది. కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 2, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఈ మున్సిపాలిటీని దక్కించుకోవడం కోసం బీజేపీ స్వతంత్ర అభ్యర్థులతో చర్చలు జరుపుతోంది. ఆదిలాబాద్, నారాయణపేట, మెట్‌పల్లి మున్సిపాలిటీలను బీజేపీ దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే స్వతంత్ర అభ్యర్థులు మద్దతిస్తేనే బీజేపీ ఈ మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుంది. నిర్మల్ జిల్లాలోని భైంసా మున్సిపాలిటీని మజ్లిస్ పార్టీ కైవసం చేసుకుంది. 26 వార్డులకు గాను మజ్లిస్ పార్టీ 12 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులతో కలిసి మజ్లిస్ పార్టీ ఛైర్మన్ పదవిని దక్కించుకునే అవకాశం ఉంది. నిర్మల్‌లో బీజేపీ ఆరు స్థానాలు దక్కించుకుంది. కార్పొరేషన్ల విషయానికి వస్తే రామగుండం (38), మంచిర్యాల (44), నల్గొండ (27)లో కాంగ్రెస్ ముందంజలో ఉండగా, కరీంనగర్ (13), నిజామాబాద్‌లలో బీజేపీ అగ్రస్థానంలో కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌ను సీపీఐ (29) కైవసం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**31 స్థానాలతో మ్యాజిక్ ఫిగర్ దాటిన కాంగ్రెస్**

**48 వార్డులకు కాంగ్రెస్ 31,బి ఆర్ ఎస్ 11, ఇతరులు 5, బి జె పి 1**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజారిటీ. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపులో ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. సూర్యాపేట మున్సిపాలిటీ లో మొత్తం 48 వార్డులకు గాను 31 వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 11 వార్డులలో టిఆర్ఎస్ స్వతంత్రులు 5, బిజెపి 1 గెలుపొందారు.మెజారిటీ వివరాలు. 1వ



వార్డు బాణోత్ సైదులు (కాంగ్రెస్)87 ఓట్ల మెజార్టీ,2 వ వార్డు తన్వీర్ (కాంగ్రెస్)763 ఓట్ల మెజారిటీ,3 వ వార్డు పడిదల సైదులు,(బీఆర్ఎస్)140 ఓట్ల మెజారిటీ,4 వ వార్డు భూక్యా జ్యోతి,(బీఆర్ఎస్)20 ఓట్ల మెజారిటీ,5 వ వార్డు విజయ నాయక్, (బీఆర్ఎస్)526 ఓట్ల మెజారిటీ,6 వ వార్డు చిలుముల సునీల్ రెడ్డి (కాంగ్రెస్)698 ఓట్ల మెజారిటీ,7 వ వార్డు ఈద ప్రవీణ్ (బీఆర్ఎస్)506 ఓట్ల మెజారిటీ,8 వ వార్డు అందిమల్ల ఇందు శ్రీ (బీఆర్ఎస్)440 ఓట్ల మెజారిటీ,9 వ వార్డు మంగమ్మ



(కాంగ్రెస్)331 ఓట్ల మెజారిటీ,10 వ వార్డు వెంకటి శేఖర్ రెడ్డి (కాంగ్రెస్)500 ఓట్ల మెజారిటీ,11 వ వార్డు ఇందిర (స్వతంత్ర)279 ఓట్ల మెజారిటీ,12 వ వార్డు కోడి నాగరాజు (కాంగ్రెస్) 471 ఓట్ల మెజారిటీ,13 వ వార్డు భూక్యా కౌసల్య (కాంగ్రెస్)229 ఓట్ల మెజారిటీ,14 వ వార్డు గాలి సాయి (బీఆర్ఎస్)306 ఓట్ల మెజారిటీ,15 వ వార్డు పిల్లల భవాని (కాంగ్రెస్)335 ఓట్ల మెజారిటీ,16 వ వార్డు ఎస్.కె జహీర్ (కాంగ్రెస్)138 ఓట్ల మెజారిటీ,17 వ వార్డు బైరాబోయిన శ్రీదేవి, (కాంగ్రెస్)188 ఓట్ల మెజారిటీ,18 వ వార్డు రామమూర్తి (కాంగ్రెస్)19 వ వార్డు పిడమర్తి కీర్తి (బీజేపీ)391 ఓట్ల మెజారిటీ,20 వ వార్డు చెంచాల మణిలత (కాంగ్రెస్)525 ఓట్ల మెజారిటీ,21 వ వార్డు బోలాగాని వీణ (కాంగ్రెస్)830 ఓట్ల మెజారిటీ,22 వ వార్డు ఎల్గురి అలివేలు (కాంగ్రెస్)458 ఓట్ల మెజారిటీ,23 వ వార్డు లక్ష్మి (కాంగ్రెస్)822 ఓట్ల మెజారిటీ,24 వ వార్డు మన్నెం మల్లేష్ (స్వతంత్ర) 360 ఓట్ల మెజారిటీ,25 వ వార్డు కోడి శిరీష (స్వతంత్ర)355 ఓట్ల మెజారిటీ,26 వ వార్డు





పోలగాని కృష్ణ(కాంగ్రెస్)773 ఓట్ల మెజారిటీ,27 వ వార్డు చిలువేరు లక్ష్మి కాంతమ్మ (స్వతంత్ర)478 ఓట్ల మెజారిటీ,28 వ వార్డు సంద్ర విజయ్ (కాంగ్రెస్)598 ఓట్ల మెజారిటీ,29 వ వార్డు రాపర్తి భవాని (కాంగ్రెస్)161 ఓట్ల మెజారిటీ, 30 వ వార్డు నామ అరుణ (కాంగ్రెస్)409 ఓట్ల మెజారిటీ,31 వ వార్డు కొండపల్లి దిలీప్ రెడ్డి (కాంగ్రెస్)200 ఓట్ల మెజారిటీ,32 వ వార్డు కుంభం రాజేందర్ (కాంగ్రెస్)254 ఓట్ల మెజారిటీ,33 వ వార్డు నాగుల వాసు (కాంగ్రెస్)679 ఓట్ల మెజారిటీ,34 వ వార్డు తాహెర్ (బీఆర్ఎస్)22 ఓట్ల మెజారిటీ,35 వ వార్డు జ్యోతి శ్రీవిద్య (కాంగ్రెస్)272 ఓట్ల మెజారిటీ,36 వ వార్డు ఎస్.కె మదార్ బీ (కాంగ్రెస్)522 ఓట్ల మెజారిటి, 37 వ వార్డు బైరు శైలేందర్ (కాంగ్రెస్)302 ఓట్ల మెజారిటీ,38 వ వార్డు గుండూరి రమేష్ (స్వతంత్ర)230 ఓట్ల మెజారిటీ,39 వ వార్డు దంతాల సాయిప్రియ (బీఆర్ఎస్)106 ఓట్ల మెజారిటీ,40 వ వార్డు కొనతం రాజేష్ (కాంగ్రెస్)409 ఓట్ల మెజారిటీ,41 వ వార్డు ఎండి షఫీ (కాంగ్రెస్)88 ఓట్ల మెజారిటీ, 42 వ వార్డు అంగిరేకుల నాగార్జున (బీఆర్ఎస్)79 ఓట్ల మెజారిటీ,43 వ వార్డు బత్తుల ఝాన్సీ (బీఆర్ఎస్)249 ఓట్ల మెజారిటీ,44 వ వార్డు గుణగంటి హేమ (కాంగ్రెస్)345 ఓట్ల మెజారిటీ,45 వ వార్డు గుండూరి పావని (బీఆర్ఎస్)918 ఓట్ల మెజారిటీ,46 వ వార్డు మొరిశెట్టి నివేదిత (కాంగ్రెస్)426 ఓట్ల మెజారిటీ,47 వ వార్డు కుమ్మరికుంట్ల వేణు (కాంగ్రెస్)427 ఓట్ల మెజారిటీ,48 వ వార్డు వెలుగు వెంకన్న (కాంగ్రెస్)51 ఓట్ల మెజారిటీ తో గెలుపొందినట్లు అధికారులు వెల్లడించారు.సూర్యాపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పట్టు సాధించడం స్థానిక రాజకీయాల్లో శక్తిసామాన్యాన్ని మార్చిన పరిణామంగా నిలిచింది ఇది ప్రాంతీయ రాజకీయాలకు కొత్త దిశను నిర్దేశించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా ఓటర్లు అధికంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు పోలింగ్ అనంతరం అంచనాలు సూచిస్తున్నాయి. విజయ అనంతరం పార్టీ శ్రేణులు భారీ సంబరాలు నిర్వహించగా నాయకులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు అభివృద్ధి పనులు వేగవంతం చేసి మున్సిపాలిటీ అని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.



# మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి వివేక్‌కు భంగపాటు

**వివేక్ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం**

**సీపీఐతో పొత్తు పెట్టుకుని జయకేతనం ఎగురవేసిన బీఆర్ఎస్**

**ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ శ్రేణులు**

**హైదరాబాద్,**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. అభ్యర్థుల భవిత వ్యం మరికొన్ని గంటల్లో తేలనుంది. 136 కౌంటింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు దాదాపు పూర్తయింది. ప్రస్తుతం వెలుడిన ఫలితాలు, కొనసాగుతున్న ట్రెండ్స్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ భారీ ఆధిక్యతను కనబరుస్తోంది. మరోవైపు, మంచిర్యాల జిల్లా రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సొంత నియోజకవర్గం చెన్నూర్ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు ముందస్తు పొత్తుతో ఎన్నికలకు వెళ్లడం ఇక్కడ ప్రధానంగా కలిసివచ్చింది. ఈ రెండు పార్టీల బలం కలిపి 14 సీట్లకు చేరడంతో మున్సిపల్ పీఠం దక్కించుకోవడం సులువైంది. మొత్తం 22 వార్డులు ఉన్న క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ 10 వార్డులు, కాంగ్రెస్ 7 వార్డులు, సీపీఐ 4 వార్డులు, ఇండిపెండెంట్ ఒక వార్డులో విజయం సాధించారు. కేడర్‌ను సమన్వ యం చేయడంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విజయవంతమయ్యారు. నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేయడంతో అక్కడ బీఆర్ఎస్ జెండా ఎగిరింది. మంత్రి వివేక్ ఇలాకా కావడంతో కాంగ్రెస్ పార్టీ ఈ మున్సిపాలిటీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అయితే, క్షేత్రస్థాయిలో సీపీఐతో పొత్తు కుదరకపోవడం, స్వతంత్ర అభ్యర్థుల ప్రభావం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలను దెబ్బతీశాయి. ఈ ఓటమిని కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

# ఎన్నికలకు ముందు మహిళలకు సీఎం స్టాలిన్ 'ముందస్తు' కానుక

**హైదరాబాద్,**

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార డీఎంకే ప్రభుత్వం మహిళలకు మరో ఆకర్షణీయ కానుక అందించింది. 'కలైంజ్ఞర్ మ హిళా హక్కుల పథకం' కింద 1.31 కోట్ల మంది లబ్ధిదారులకు ముందస్తు మూడు నెలల ప్యాకేజీని విడుదల చేసింది. ముందస్తు రూ.3,000తో పాటు వేసవి ప్రత్యేక ప్యాకేజీ కింద మరో రూ.2,000... మొత్తం రూ.5,000 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ సోషల్ మీడియాలో ఈ వివరాలు వెల్లడించారు.ఎన్నికల సాకుతో ఈ సాయాన్ని అడ్డుకునే ప్రయ త్నాలు జరుగుతున్నాయని స్టాలిన్ విపక్షాలపై మండిపడ్డారు. ఈ కారణంగానే, ముందస్తుగా నిధులు విడుదల చేశామని తెలిపారు. మళ్లీ గెలిస్తే ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ రూ.1,000 సాయాన్ని రూ.2,000కు పెంచుతామని హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ట్రాన్స్‌జె ండర్లకు ఇచ్చే సామాజిక భద్రతా పింఛన్లను రూ.1,200 నుంచి రూ.2,000కు పెంచుతామని తెలిపారు.

# పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయోత్సవ సంబరాలు

**12 వార్డుల్లోనూ మిన్నంటిన వేడుకలు**

**విజేతలకు బ్రహ్మరథం పట్టిన ఓటర్లు**

**బాణసంచా డోలు బాజాలతో మిన్నంటిన సంబరాలు**

**నాగార్జున సాగర్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**




నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది మొత్తం 12 వార్డుల్లోనూ అభ్యర్థులు తమ గెలుపును కార్యకర్తలు,ప్రజల మధ్య ఘనంగా జరుపుకున్నారు ఫలితాలు వెలువడగానే అభ్యర్థుల అనుచరులు బాణసంచా కాలుస్తూ,మిఠాయిలు పంచుతూ సంబరం చేసుకున్నారు,నందికొండ పట్టణంలో 1వ వార్డు విజేత యాకిడి నాగ మల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికారు హస్తం నినాదాలతో వార్డు మారుమోగింది,2వ వార్డు నటువ నరేందర్ విజయం సాధించడంతో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది కార్యకర్తలు ఒకరికొకరు సంబరాలు చేసుకున్నారు,



3వ వార్డు గూడపర్తి రాజా ప్రసాద్ గెలుపును పురస్కరించుకొని వార్డులో డప్పు వాయిద్యాల మధ్య భారీ ఊరేగింపు సాగింది,సందర్భంగా రాజా ప్రసాద్ మాట్లాడుతూ ఈ విజయం నాది కాదు,3వ వార్డు ప్రజలది.సామాన్యుడి గొంతుకగా నన్ను



ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత, అంకితభావంతో 3వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని అన్నారు,4వ వార్డు మంద గౌతమి గెలుపుతో మహిళా ఓటర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి,ఇంటింటికీ తిరుగుతూ ఆమె ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.5వ వార్డు సీనియర్ నాయకులు పాయర్డు బాబు రావు విజయం సాధించడంతో అనుచరులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.6వ వార్డు అంగోతు చందులాల్ భారీ మెజారిటీతో గెలవడంతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో వార్డులో సందడి నెలకొంది,7వ వార్డు మైలపల్లి జానకి తన విజయాన్ని ఓటర్లకు అంకితం చేస్తూ వార్డులో పర్యటించారు,ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.8వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నకిరేకంటి రమణ గెలుపుతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు.9వ వార్డు ఇర్ల రామకృష్ణ గెలుపు వార్త వినగానే కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ,డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు.10వ వార్డు యువనేత వి. వినిషా విజయం సాధించడంతో వార్డులో నూతనోత్సాహం కనిపించింది భారీ



ర్యాలీతో ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

11వ వార్డు పగడాల నాగరాజు తన మద్దతుదారులతో కలిసి వార్డులో భారీ ఊరేగింపు నిర్వహించారు అడుగడుగునా ప్రజలు ఆయనకు నీరాజనాలు పట్టారు. 12వ వార్డు స్వర్ణ మానస గెలుపుతో మున్సిపాలిటీలో బాణసంచా వెలుగులతో వార్డు జిగేల్మంది,ఈ సందర్భంగా విజయ సంబరాల్లో పాల్గొన్న అభ్యర్థులు తమపై నమ్మకంతో పార్టీ బీఫామ్ ఇచ్చినా మాజీ మంత్రి,సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు, అలాగే తమపై నమ్మకం ఉంచి గెలిపించిన నందికొండ ప్రజల రుణం తీర్చుకుంటా మనరు వార్డులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ విజయ యాత్రలతో నందికొండ మున్సిపాలిటీ లో రాజకీయ సందడితో నిండిపోయింది,ఈ విజయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

